మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- రైతుసంఘం జాతీయ నాయకులు సాగర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు యువకులు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని రైతు సంఘం జాతీయ నాయకులు సాగర్ అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఆదర్శ బీఈడీ కళాశా లలో ప్రారంభమయ్యాయి. మొదటి క్లాస్ రైతు సంఘం జాతీయ నాయకులు సాగర్ శాస్త్రీ ఆలోచన క్లాసులో మాట్లాడుతూ.. దేశం బీజేపీ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వచ్చి రాగానే దేశంలో మతాల మధ్యలో చిచ్చుపెడు తూ దేశంలో మతం పేరు ప్రజలను విభజిస్తు పరిపాలన కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. మతం పేరుతో ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తూ దేశంలో లౌకి తత్వం లేకుండా చేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎన్ని కష్టాలు వచ్చిన, ప్రభుత్వ విధానాలకు ప్రత్యేకంగా పోరాటం చేసి విద్యా ర్థులు చదువులో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రశాంత్, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి నుంచి సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో నేటి నుంచి సీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బాలరాజ్, జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ యువతీ యువకులు క్రీడాకారులు అథ్లెటిక్స్ వాలీబాల్ ఫుట్‌బాల్, కోకో క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రీడలలో ఆసక్తి ఉన్న యువ క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

తడారి పోతున్న చివరి ఆయకట్టు

- జూరాల కాల్వల లైనింగ్ ధ్వంసం
- సమీప పొలాలకు కొనసాగుతున్న వారబంది
- మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్న రైతులు
- సింగోటం ద్వారా గోపాల్‌దిన్నెకు కెనాల్ అయితేనే చివరి ఆయకట్టుకు నీరు



కృష్ణ తుంగభద్ర నదులు పొంగిపొర్లుతున్న ఇక్కడ మాత్రం సాగు నీటి కోసం వారబంది తప్పడం లేదు. వందల టీఎంసీల నీళ్లు వచ్చి సముద్రంలో చేరుతున్న సమీప పంట పొలాలకు సాగునీరు ఇవ్వలేని దయనీయస్థితి మన పాలకులది. జూరాల కల్వకుర్తి ప్రాజెక్ట్ కింద ఉన్న చివరిఆయకట్టు అయిన వీపనగండ్ల, చిన్నంబావి, తలకొండప ల్లి, మాడ్గుల, ఆమనగల్, కడ్తాల మండలాలకు సాగునీరు లేక పంట పొలాలు బీల్లుగా మారాయి. అక్రమంగా నీటి వాడకం కాల్వ మరమ్మ తుల నిర్వహణలోపంతో ఇక్కడి పంట పొలాలకు సాగునీరు అందడం లేదని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. సింగూటం నుంచి గోపా ల్‌దిన్నే వరకు కెనాల్ ఏర్పాటు ద్వారా సాగునీరు అందించాలని పలు పార్టీల ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు వరప్రదాయినిగా ఉన్న జూరాల ప్రాజెక్టు చివరి ఆయకట్టు ఎండిపోతున్నది. జూరాల నుంచి ఎడమకాల్వ ద్వారా గోపాల్ దిన్నే వరకు ప్రధాన కాల్వ ఉంది. కాల్వలు ఉన్నప్పటికీ మరమ్మతులు లేక చివరి ఆయకట్టుకు సాగునీరందడం లేదు. జూరాల మొదలుకొని గోపాల్‌దిన్నే వరకు వేలాది మోటర్లు వేసుకుని రైతులు నీటిని తరలిస్తున్నారు. అక్రమంగా నీటిని తరలించడం ద్వారా స్థిరీకరించి నాయకత్వకు సాగునీరు లేకుండా పోతుంది. అక్రమంగా మోటార్లు పెట్టి నీటిని తరలిస్తున్న రైతులను నియంత్రించడం లేదు. ప్రధానంగా కాలువలకు మరమ్మతులు లేకపోవడం వల్ల మీరంతా వృథాగా పోతున్నది. లైనింగ్ ధ్వంసమైంది. దీంతో చాలా చోట్ల కాల్వకు అడ్డంగా రాళ్లు వేసి నీటిని తరలిస్తున్నారు. ఒకవైపు అధికారులు వారబంది పెట్టడంతో ఎండ పోతున్న పంటలు మరోవైపు నీటిని అక్రమంగా తరలించడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. కాల్వలనుంచి వృథా అవుతున్న నీటిని అరికట్టడం లేదు. కాల్వల పూడిక తీయడం లేదు. ఎత్తు లేకపోవడంతో నీరు కట్టల పైనుంచి పారుతుంది. షట్టర్లు సరిగ్గా బిగించకపోవడంతో వృథావు తుంది. ముఖ్యంగా నిర్వ హణకోసం వేసిన రోడ్లను ధ్వంసం చేయడంతో కాల్వల ప్రమాద స్థాయికి చేరా యి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిస్థితి మరి దారు ణంగా మారింది. గౌరీ దేవిపల్లి, జొన్నలబగుడా నుంచి వచ్చే కాల్వల నీరు చివరి ఆయకట్టుకు చేరడం లేదు. అచ్చంపేట, వంగూరు, చారగొండ, మాడుగుల, ఆమనగల్, తలకొండప ల్లి గ్రామాలకు చుక్కనీరు రావడం లేదు. కాల్వలు ఉన్న పుటికీ ఈ ప్రాంత పంటపొలాలు బిల్లుగా మారుతున్నాయి. ప్రధాన కాల్వల నుంచి వచ్చిన నీరు రిజర్వాయర్లు నిండిన తర్వాత దుందుభి నదిలోకి వదులు తున్నారు. తాడూరు, గుంతకోడూరు మధ్యలో ఉన్న చిన్న కాల్వ ద్వారా వచ్చే నీరునెలకు దు రు ఆవంచ వద్ద నీరువృథాగా పోతుంది. అధికారులు స్పందించి వృథాగా దుందుభీ వాగులోకి వెళ్లకుండా నివారిస్తే వందల ఎకరాలకు సాగు నీరు అందుతుంది.

ఎండుతున్న పంట పొలాలు

జూరాల కల్వకుర్తి ప్రాజెక్టుల పరిధిలో ఉన్న చివరి ఆయకట్టు ఎండిపో తుం ది. ముఖ్యంగా జూరాల చివరి ఆయకట్టైనా చిన్నంబావి, వీపనగండ్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి. పెసర వేరుశనగ, మొక్కజొన్న పంటలు అధికంగా సాగుచేశారు. నీటి సరఫరా ఆగిపోవడంతో రైతులు బోరు మోటర్ల మీద ఆధా రపడి వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారు. ఈ ప్రాంత పంట పొలాలకు సాగునీ రు అందివ్వాలంటే... ప్రధానంగా సింగోటం నుంచి గోపాల్ దిన్నె వరకు కల్వకు ర్తిఎత్తిపోతల పథకం నీటిని అందివ్వాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కాల్వ కోసం ఇప్పటికే నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఈ కాల్వను పూర్తిచేస్తే జూరాల చివరి ఆయకట్టు సాగునీరు సమస్య తీరు తుంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీటిని సాగు భూములకు అం దించ డంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. రిజ ర్వాయర్లు నిండిన తర్వాత చివరాయకట్టు సాగుపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. ఎత్తు ప్రాంతం కావడం చేత నీరు వెళ్లడంలేదని సాకులు వెతుకుతున్నారు. ముందు సర్వే చేసి కాల్వలు తవ్విన తర్వాత ఎత్తు అనే సమస్య ఉండదు. ఈ ప్రాంత ప్రజలు వేరు శెనగ, మొక్కజొన్న, వరి పంటలను ప్రధానంగా సాగుచేశారు. నాగర్‌క ర్నూల్, వనపర్తి జిల్లాల పరిధిలో సుమారు ఐదు లక్షల ఎకరాల పైగా వివిధ రకాల పం టలను సాగు చేశారు. ఈ పంటలన్నీ జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టుల మీద ఆధా రపడి సాగయింది. అధికారుల వైఫల్యంతో చివరి ఆయ కట్టుకు సాగునీరు అందే పరిస్థితులు లేకుండాపోయాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చివరి ఆయ కట్టుకు సాగునీరందించేలా చర్యలు తీసుకోవాలని పలు రైతు సంఘాలు కోరుతున్నాయి.



సింగూటం ద్వారా సాగునీరు అందించాల్సిందే



జూరాల చివరి ఆయకట్టు అయిన చిన్నంబా వికి సాగునీరు అందివ్వాలంటే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సింగోటం నుంచి నీటిని తరలించాల్సిందే. ముఖ్యంగా వారబందితో రైతులు ఇబ్బంది పడుతు న్నారు. అధికారుల నిర్లక్ష్యంతో కాల్వల మరమ్మత్తులు లైనింగ్ పనులు చేయడం లేదు. దీంతో మీరంతా వృథా గా పోతుంది. ఎగువన వేలాది మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్న అధికా రులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చూడాలి. ప్రత్యామ్నాయంగా సింగో టం నుంచి గోపాల్ దిన్నె వరకు కాలువల ద్వారా నీటిని తెచ్చేందుకు ప్ర భుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

- వీసీసీ కార్యదర్శి, రంగినేని అభిలాషరావు

సింగోటం రిజర్వాయర్ నుండి నీటిని తరలించాలి



జూరాల చివరి ఆయకట్టు సమస్య ఏటా ఉంటుంది. ఇప్పటికే వారబంది పేరుతో వారానికి ఒకసారి నీటిని వదులుతున్నారు. ఎండాకాలం ము దురడంతో వచ్చే నీరు చివరి పంట పొలాలకు అంద డం లేదు. కాల్వల మరమ్మతులు లైనింగ్‌ను ఏర్పాటు చేయకపో వడంతో చివరాయకట్టు సాగు సమస్యగా మా రింది. ముఖ్యంగా వేలాది మోటార్ల ద్వారా రైతులు సాగు నీటిని తరలించడంతో సాగునీరు అందడం లేదు. ఇప్పటికైనా కాల్వల్లో నెలకొన్న సమ స్యలను పరిష్కరించి పంట పొలాలకు సాగునీరు అందిం చేలా చర్యలు తీసుకోవాలి.

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల్‌రెడ్డి, వనపర్తి

స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

- కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అఖ్తర్
- 25వ వేసవి ఉచిత కరాటే శిబిరంలో యోగా శిక్షణ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

స్వీయ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కో-ఆర్డినేషన్ కమిటీ జిల్లా కన్వీనర్ మోసీన్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనా ర్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో 25వ వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరంలో భాగంగా ఆది వారం విద్యార్థులకు యోగా శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథు లుగా పాల్గొన్న మోసీన్ ఖాన్, జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మా ర్షల్ ఆర్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవ డంతో శారీరక దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చున్నా రు. తద్వారా చదువులో కూడా ముందుంటారని అన్నారు. గత 25 ఏళ్ల నుంచి వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరం నిర్వహిస్తున్న కింగ్ షోటో కాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహం గీర్ పాషా ఖాద్రీని అభినందించారు. క్లబ్ ఆధ్వర్యంలో ఎంతోమంది విద్యార్థులు, యువత కరాటే శిక్షణ తీసుకొని రాణిస్తుండడం అభినందనీయమన్నారు. అనం తరం జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి బాల్ రాజు, యోగ క్రీడా కారిణి బాల మణి విద్యార్థులకు ప్రత్యేకంగా యోగా శిక్షణా అందజే శారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ సంఘం కార్యానిర్వాహక కార్యదర్శి చెన్న వీరయ్య, కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌం డర్ జహంగీర్ పాష ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్, ఛైర్మెన్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బాలు మహేందర్ నాయక్ , హమీద్ అలీ, బీఆర్ఎస్ నాయకుడు ఎజాస్ , బ్లాక్ బెల్ట్ విద్యార్థులు నేహా ఫాతిమా, ఖాజా పాషా, షరీఫ్, సాయి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే బ్లాక్ బెల్ట్ సాధించిన శ్రవణ్

- అభినందించిన మాస్టర్లు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో జీకే షో టోకాన్ ఆధ్వర్యంలో కరాటే శి క్షణ పొందుతున్న శ్రవణ్ బ్లాక్ బెల్ట్ సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్, జీకే షోటోకాన్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తె లిపారు. శ్రవణ్ గతకొంత కా లంగా కరాటే మార్షల్ ఆర్ట్స్‌లో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ బ్లాక్ బెల్ట్ స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు శ్రవణ్‌ను జీకే షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జి.కృష్ణయ్య, ఎగ్జామినర్, సీనియర్ మాస్టర్ రవికుమార్ అభినందించి బ్లాక్ బెల్ట్ అందజేశారు. కార్యక్రమంలో నవీన్ కుమార్, రాజు, అఖిలేశ్వర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే



నవతెలంగాణ -రాజాపూర్

మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీలోని జక్కం పేట చించోడ్ రేణుకదేవీ జ్ఞాపకార్థంతో చించోడ్ దొండ్లపల్లి మాజీ సర్పంచ్ జయమాల పారిశ్రామికవేత్త గిరిధర్ రెడ్డి నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమంలో ఆదివారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా క్టర్ సి లక్ష్మారెడ్డి, డీసీ ఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఆలయ నిర్మాణదాత యు వ నేత చించోడ్ అభిమాన్యురెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాత అభిమాన్యురెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు సేవ కార్యక్రమం చేయడమే తమ లక్ష్యమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సుశీల రమేష్‌నాయక్, జెడ్పీటీసీ కాత్రావత్ మోహన్‌నాయక్, సర్పంచ్ శ్రీని వాస్, సర్పం చుల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం యా దవ్, బాలానగర్ మండల అధ్యక్షుడు కర్ణం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ వెంకటచారి, చొక్కంపేట్ సర్పంచ్ కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, దొండ్లపల్లి సర్పం చ్ లక్ష్మీదేవి రంజిత్‌గౌడ్, తిర్మలపూర్ సర్పంచ్ మహే శ్వరిమైపాల్ రెడ్డి, సీని యర్ నాయకులు నాగిరెడ్డి, అభిమాన్య యువసేన మండల అధ్యక్షుడు రామ కృష్ణగౌడ్, బంగారి వెంకటేష్, వెంకట య్య గౌడ్, శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్లు ప్రియాంక, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -మహమ్మదాబాద్

రెండోరోజు శ్రీ వీరఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గాదిర్యాల్‌లో ఆదివారం తెల్లవారు జామున రథోత్సవం, స్వామి వారికి అభిషేకం, పల్లకి సేవ, బోనాలతో ఆటపాటలతో, పోతురాజు వేషధా రణలతో ఉత్సాహంగా భక్తులు జరుపుకున్నారు. గ్రామంలో ఆంజనేయస్వామి నామస్మ రణంతో మార్మోగింది. భక్తులు గ్రామ ప్రజలు ఆలయంలో ప్రత్యేక పూ జలు చేశా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరికిటి వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ కోట్ల రాము లమ్మ, డిప్యూటీ సర్పంచ్ రామకృష్ణ,దేవనొల్ల హను మయ్య, మా చరం రాఘవేం దర్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, ముచ్చర్ల సురేష్, కోట్ల రాములు, శీలం హనుమయ్య, కే హెచ్ వెంకటయ్య,అంజనాచారి,గొల్ల గోపాల్, గౌర మొల ఆంజనేయులు, అం జిలయ్య, పారుపల్లి నర్సింహులు, గాజుల శ్రీనివాసులు, కేహెచ్ రాములు, కోట్ల ఆంజనేయులు, కోట్ల వెంకటయ్య పాల్గొన్నారు.



బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా

జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాగయ్య



నవ తెలంగాణ-హన్వాడ

మహబూబ్నగర్ జిల్లా బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పరంధా ము లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్తయ్య జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవ నంలో ఆదివారం నూతనంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా ప్రవీణ్ కో-శా ధికారిగా అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగయ్య మాట్లాడుతూ.. సమాజంలో దళితులకు జరుగుతున్న అవమానాలు వారిపై జరిగే అత్యాచా రాలు హత్యలు ఆత్మగౌరవం లేని సమాజంలో బతుకుతున్న విధానం గురించి అంబేద్కర్ తెలియజేశారని అన్నారు. అంబేద్కర్ ఎన్నో అవమానాలను ఎదుర్కొ ని భారత రాజ్యాంగాన్ని రాసి దళితులకు వారి అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. హిందూ సమాజంలో నేటికీ అంటరానితనం వివక్ష కొనసా గుతుం దని అన్నారు. అందుకోసమే ఆనాడు అంబేద్కర్ నేను హిందువుగా పుట్టాను కా నీ బౌద్ధునిగా చనిపోతానని బౌద్ధ మతాన్ని స్వీకరించాలన్నారు. బౌద్ధ మతంలో ఓర్పు సహనం ప్రేమ హింసలేని జీవితం వీటితో ఎన్ని సమస్యలు ఉన్నా పరిష్క రించుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అందుకోసమే వ్యక్తి పరి పూర్ణత కోసమే బుద్ధిజం సొసైటీని ఏర్పాటు చేశామన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ గ్రామాల్లో యువతను చైతన్యపరిచి బుద్ధిజం స్థాపన కోసం కృషి చేయాలన్నారు. జిల్లా కమిటీ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బుద్ధిజం అభివృద్ధికోసం అం బేద్క ర్ చూపిన మార్గంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్ర మం లో పలువురు బుద్దిస్ట్ నాయకులు కిషన్‌దాస్, రాములమ్మ, లక్ష్మయ్య, గోపాల కృష్ణ, ఫతేపురం బాలకృష్ణయ్య, ఫతేపురం వెంకటయ్య, గోవిందు రావుల కిష్ట య్య, రామాంజనేయులు, కురుమయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

అంబలికేంద్రం ఏర్పాటు హర్షణీయం





- కొనసాగుతున్న అంబలి కేంద్రం
- నిర్వాహకులు చల్లగా ఉండాలి తండా ప్రజలు

నవతెలంగాణ- పానగల్

అంబలికేంద్రం ఏర్పాటు హర్షణీయమని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ , సర్పంచ్ శాంతమ్మ అన్నారు. ఆదివారం గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ , సర్పంచ్ శాంతమ్మ అంబ లి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పానగల్ మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో మార్చి 15 నుంచి అంబలి కేంద్రాలు గిరిజన సంఘం, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ తనసొంతం ఖర్చులతో రెండు నెలలపాటు అంబలి కేంద్రాన్ని కొనసాగిస్తున్నారన్నారు. అంబలి కేంద్రా ల్లో రోజువారీగా 200 నుంచి 300 మంది ప్రజలు అంబలి తాగి దాహార్తిని తీర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు.

గిరిజన సంఘం సీపీఎం పార్టీ నిర్వాహకులు చల్లగా ఉండాలని తండా ప్రజలు పేర్కొంటున్నారని తెలిపారు. గ్రామాల్లో చాలామంది వలసలు వెళ్లిపోవడంతో వృద్ధులు ఇంటి దగ్గర ఉండడం, ఉపాధి కూలీలకు పనిచేసే ప్రదేశంలో ఎండ తీవ్రత అధికం కావడంతో అక్కడ అంబలి కేంద్రం, చలి వేంద్రం ఏర్పాటు చేసి పేదలకు తమ వంతు సహకారం అందిం చాలనే ఉ ద్దేశంతో అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామం లో గత ఐదు సంవత్సరాల నుంచి అంబలి కేంద్రాలు ఏర్పాటు చేస్తుండ టంతో సంతో షించదగ్గ విషయమని పేర్కొన్నారు. అంబలికేంద్రాన్ని ఎంపీడీవో నాగేశ్వర్ రావు, తదితరులు సందర్శించి నిర్వాహకులను అభినందించినట్లు తెలిపారు.

దొంగతనాల నివారణకోసం చర్యలు

- ఎస్పీ నరసింహ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



వేసవి సెలవులలో దొంగత నాల నివారణకోసం చర్యలు చేప ట్టినట్లు ఎస్పీ నరసింహ ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు తెలియజేయడం ఏమ నగా ఊరు వెళ్లాల్సి వస్తే తమ వి లువైన బంగారు, వెండి, ఆభర ణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ల లో భద్రపర్చుకోవాలని లేనిచో త మ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని తెలిపారు. సెల వులలో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్, సీసీ కెమరాలను ఏర్పాటుచేసుకోవడం, తమ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళం అమర్చుకొవడం చేయ్యాల న్నారు. తాళం వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే తమ స్థానిక పోలీసుస్టేషన్‌లో సమా చారం ఇవ్వాలని తెలిపారు. తమ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయడం, వీలైతే చక్రాలకు చైన్స్‌తో లాక్ వేయడం మంచిదన్నారు. ఎట్టి పరిస్థితులలో గుర్తుతెలియని వారిని ఇంట్లో పనికి పె ట్టుకో కూడదని, నమ్మకమైన వాచ్‌మెన్‌లను మాత్రమే, సెక్యూరిటీ గా ర్డులుగా నియమించు కోవాలని సూచించారు. తమ ఇంట్లో అమర్చిన సీసీ కె మెరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ చూసుకుంటా ఉండా లన్నారు. పెద్ద డోర్ కు తాళం కప్ప వేసినప్పటికీ అవి కనిపించకుండా కర్టెన్స్‌తో కవర్ చేయడం లేదా లోపలినుంచి తాళం వేయడం మంచిదన్నారు. తమ ఇంటి దగ్గర గల తమకు నమ్మకమైన ఇరుగు పొరుగు వారికి తమ ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పడం మంచిదని తెలిపారు.

ఉత్సాహంగా కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

- ప్రతిభా ఆధారంగా బెల్టుల ప్రధానం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మున్సిపాలిటీ పరిధిలోని అప్పన్నపల్లి జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఆదివా రం జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా మాస్టర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బ్లాక్ బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్, చీఫ్ ఇన్ స్ట్రక్టర్ జి.కృష్ణయ్య, చైర్మన్ రవికుమార్ ఎగ్జామి నర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కరాటే బెల్టు గ్రేడింగ్‌ను పరీక్షిం చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఫౌండర్ జి.కృష్ణయ్య మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడంతో దేహధారుఢ్యం పెంపొందుతుందన్నారు. జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. జీకే షోటోకాన్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. బ్లాక్ బెల్టు సాధించిన విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను వృథాపోనివ్వకుండా నూతన తరగతులు ఏర్పరుచుకొని కరాటే శిక్షణ అందజేయాలని కోరారు. మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో ఐశ్వర, ఎస్.హరిణి, అభినవ్, జయవంత్, నవతేజ, నిశాంత్, వినయకుమార్, రామ్ చరణ్, సాయి నందు, భూపేష్, తిమ్మప్ప, ఎల్. శ్రవణ్, గౌతమ్ లు బ్లాక్ బెల్టులు సాధిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, మున్సి పల్ కౌన్సిలర్ రామాంజనేయులు, జీకే షోటోకాన్ కరాటే జిల్లా అధ్యక్షుడు శివకుమార్, పట్టణ అధ్యక్షులు రాజు, మాస్టరు శివకుమార్, నవీన్ కుమార్, రాజు, అఖిలేశ్వర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
2
సోమవారం 15 మే 2023



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట సమీపం నుంచి గాంధీచౌక్ వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ ఛైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ చెన్నయ్య, పోషన్న, రామకృష్ణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, పీఏసీఎస్ ఛైర్మన్లు గాడి కృష్ణమూర్తి, లక్ష్మి కాంత్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, గడ్డమీద శ్రీనివాసులు, అనిల్ కుమార్ గౌడ్, గోపాలు, విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గంధం



- రోడ్డుపైనే చెత్తచెదారం
- డ్రైనేజీలు అస్తవ్యస్తం
- పట్టించుకోని నాయకులు,అధికారులు
- ఆందోళనలో వార్డు ప్రజలు

నారాయణపేట టౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 13,17లలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. వార్డ్ నెంబర్ 13 లో రోడ్లు సరిగా లేక రాత్రి సమయాలలో వార్డు నుంచి బయటికి వెళ్లాలంటే వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయని మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్‌లకు విన్నవించిన పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డు కౌన్సిలర్ బీ.నారాయణమ్మ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు వార్డు ప్రజలు పేర్కొం టున్నారు. పేరుకుమాత్రమే కౌన్సిలర్‌గా పెత్తనం మొత్తం ఆమె భర్త పార్టీ అండదండలతో చెలాయిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. 17వ వార్డులో రోడ్డుపైనే చెత్త చెదారంతో నిండుకుపోయింది. పారిశుద్ధ కార్మికులు ఇటువైపు రాకపోవడంతోనే రోడ్డుపై చెత్తపేరుకు పోయిందని వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శశికాంత్ చామకూర పేర్కొన్నారు. డ్రైనేజీ చెత్త చెదారం నిండుకుపోవడంతో దుర్గంధం వెద జల్లుతుంది. దీంతో దోమల బెడద అధికమై మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధుల బారిన పడే అవకాశాలు లేకపోలేదని వార్డు ప్రజలు వైస్ ఛైర్మన్ దృష్టికి, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.17వ వార్డు కౌన్సిలర్ హరి నారాయణ భట్టడ్ పట్టణ వైస్ ఛైర్మన్‌గా కొనసా గుతున్న రోడ్డుపైనే చెత్తపేరుకుపోవడం గమనార్హం. ఈ విషయమై హరి నారాయణభట్టడ్‌ను వివరణ కోరగా మై క్యాకరూ.. అని చెప్పారు. ఎన్నికలకు ముందు ఎన్నో వాగ్దానాలు చేసిన వైస్ ఛైర్మన్‌గా గెలిచి వార్డులో నెలకొన్న సమస్యలను పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. డ్రైనేజీలోనే వాటర్ పైప్ ట్యాంకుకు కనెక్షన్ ఇవ్వడంతో ఆ పైప్‌నకు రంధ్రాలు పడి మురికి నీరు పైపుల్లోకి చేరే అవకాశాలు లేకపోలేదు. పైప్‌లైన్ నుంచి వచ్చే మురికి నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారనివైస్ ఛైర్మన్, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశికాంత్ చామకూర వాపోయారు. ఏదిఏమైనప్పటికీ ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వార్డు ప్రజలు కోరుతున్నారు.





మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

- జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్



పాన్‌గల్ : మతోన్మాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత పోరాడాలని జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్ గారు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా, పాన్ గల్ మండలం, తెల్లరాళ్లపల్లి గ్రామంలోని లిటిల్ స్టార్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి నాయకత్వ శిక్షణా తరగతులు ఆదివారానికి రెండోరోజుకు చేరారు. ఈ శిక్షణా తరగతుల్లో "మతం- మతోన్మాదం'అనే అంశంపై జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడారు. దేశంలో బీ జేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతం, కులంపేరుతో దా డులు అధికమయ్యాయన్నారు. సాంస్కృతిక రంగంలో మార్పులు చేసి చరి త్రని వక్రీకరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కేంద్రప్రభుత్వం హరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ విద్యా సాధనకై, లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం. బాల్యా నాయక్, ప్రజా కవి, రచయిత కాకం అంజన్న, ఎస్ఎఫ్ఐ నాయ కులు వినోద్, క్రాంతి, శివ, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



గట్టు : గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఈ శ్రమ బీమా ఇన్సూరెన్స్ పథకాన్ని సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన ఈ శ్రమ ప్రమాద బీమా పథకాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ప్రమాదం, మరణం, శాశ్వత అంగవైకల్యం సంభ విస్తే రెండు లక్షలు ఈ శ్రమ ద్వారా లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలి పారు. ఎన్ ఆర్ ఈజి ఎస్ లేబర్స్, అంగన్వాడీ టీచర్స్, మిడ్ డే మిల్స్ వర్కర్లు , గ్రామస్తులు (16) సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల్లోపు వారు ఈ శ్రమ ప్రమాద బీమాకు అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సత్యనారాయణ, ఈ శ్రమ బృందం సభ్యులు అనిల్ , రామ, వనిత, సౌమ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోండి

ఊట్కూర్ : సీఎం కప్ క్రీడా పోటీలు ఊట్కూర్ తెలంగాణా క్రీడా ప్రాంగణంవద్ద ఈ నెల 16న (మంగళవారం) ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో కాళప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ పేర్లు, గ్రామ పంచాయతీ, వారు ఆడే ఆటల పేర్లతో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా క్రీడాకారుల వయస్సు 18 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాల్లోపు ఉండాలని సూచించారు.

నేటి ప్రజావాణి రద్దు

నారాయణపేట టౌన్ : నేటి ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజావాణికి ఎవరూ రాకూడదని పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో..గొంగళ్ల రంజిత్‌కుమార్



ధరూర్ : జోగులాంబ గద్వాల వానపల్లె, ఈడిగోని పల్లె,జమ్మిచేడ్, ఉలిగే పల్లె, నేతోనీ పల్లె, మల్దకల్, ఎల్కూర్, గోను పాడు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో.. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు శ్రీనివాస్ యాదవ్, లవన్న, రంగ స్వామి, ప్రేమ్ రాజ్, గోపాల్, మునెప్ప, నేతన్న, మీసాల కిష్టన్న, అంజి, సుదర్శన్, దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్‌లో జేకే బిల్డర్స్ వర్సెస్ బీసీ కాలనీ కింగ్స్



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో కౌన్సిలర్ జయమ్మ కోటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ కాలనీ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్‌కు జేకే బిల్డర్స్ వర్సెస్ బీసీ కాలనీ కింగ్స్ చేరుకున్నాయి. ఆదివారం జరిగినఫైనల్ మ్యాచ్‌ను టాస్ వేసి బండ్ల సాయి సాకేత్ రెడ్డి ప్రారంభించారు. అలాగే గద్వాల నియోజకవర్గం, మండలంలోని గోనుపాడు, టీరెల్లి , బసా పురం గ్రామాల్లో జరిగిన పలు వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే తన యుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన వధూవరులకు కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణ కుమార్‌రెడ్డి, గద్వాల పట్టణ అధ్యక్షుడు తెలుగు గోవింద్, నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలను అరికట్టాలి

వనపర్తి : నాసిరకం విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా వ్యవసాయశాఖ అధికారులు చూడాలని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రైతులకు ఈ నెల 25 నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని రబీ సీజన్లో వనపర్తి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులలో నాసిరకం వరి విత్తనాలను రైతులకు అంటగట్టి రైతులకు నష్టం కలిగించే వరి విత్తనాలు ఇచ్చిన షాపుల వారిని గుర్తించి, వారి లైసెన్స్ ను రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ సారి ఆ విధంగా జరగకుండా చూడాలని, వరి విత్తనాల్లో ఎక్కువ శాతం తొనేంగా విత్తనాలు అధికంగా ఉన్నందున రైతులు తీసుకునే విత్తనాలకు షాపులవారు బిల్లులు ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు. వనపర్తి జిల్లాల్లో కొత్త పేర్లతో నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టకుండా ప్రతి సీడ్స్ అండ్ పెడ్ సి సైడ్స్ దుకాణాల దగ్గర బోర్డు ఏర్పాటు చేసి ఏ సీడ్స్ కు సంబంధించిన కంపెనీ విత్తనాలు షాప్ ల వారి దగ్గర స్టాక్ ఉన్నాయో బోర్డు పైన వ్రాసే విధంగా చూడాలని నకిలీ కంపెనీల పేరుతో రైతులను నట్టేట ముంచే షాపుల వారిని గుర్తించి వారికి సరైన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు.

మల్టీపర్పస్ వర్కర్ పద్ధతిని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : మల్టీ పర్పస్ వర్కర్ పద్ధతిని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాల యంలో రామచంద్రయ్య అధ్యక్షతన తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం వనపర్తి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పాల్గొని ప్రసం గించారు. గ్రామ పంచా యతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ వర్కర్ పద్ధతి రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒక వెయ్యి పెంచడం సరి కాదని కనీస వేతనం రూ. 26,000 /-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు అనేక గ్రామాల్లో వారాంతపు సెలవులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 12 గంటలు విధులు నిర్వహించేలా పనివత్తిడి చేస్తుండటం అన్యాయం అన్నారు .కనీసం కార్మిక చట్టాల అమలు చేయాలని, ఎనిమిది గంటల పని అమలు చేయాలన్నారు. వనపర్తి జిల్లా లో కార్మికుల పై రాజకీయ నాయకులకు చెప్పినట్లు పని వినలేదని ఉద్యోగాలు తొలగించి కొత్తవారిని నియమి స్తుండటం అన్యాయమని, చట్టప్రకారం కార్మికులను నియమించిన వారిని కొనసాగిం చాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నంది మల్ల రాములు,తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ మండల నాయకులు రామచంద్రయ్య, ఎం.రాజు నాయక్, నాగ రాజు ,సీ. చిన్న బుచ్చన్న ,డీ. బాలయ్య, మంద బాలయ్య, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా జీ. లక్ష్మీనారాయణ



నర్వ : నారాయణపేట జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా జీ. లక్ష్మీనారాయణను నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల సుదర్శన్ తెలిపారు. ఆదివారం బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్మీనారాయణను ప్రత్యేకంగా నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షులుగా నియ మించడం జరిగిందన్నారు. సమాజ శ్రేయస్సుకై మహనీయులు పూలే, అంబేద్కర్, కాన్షిరాం చూపిన బాటలో నడుచుటకై బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా.. మండల విద్యాధికారిగా ఉన్న పదవీ ఇంకా మూడు సంవత్సరాలు మిగిలి ఉండగా ఉద్యోగానికి రాజీ నామా చేసి సమాజసేవకు అంకితమవుతాడని ప్రత్యేకంగా నియ మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జీ. లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ మహనీయుల ఆశయాలతో ముందుకెళ్లి పార్టీని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నాపై నమ్మకాన్ని ఉంచి నాకు జిల్లా బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీకి సేవ చేస్తానన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని మోట్లంపల్లి గ్రామ వీఆర్ఏ బండలయ్య మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆత్మకుర్ తాహసీల్దార్ సింధుజ ఆదేశాల మేరకు.. దహనసంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. పదివేలు,వీఆర్ఏ జేఏసీనాయకులు రూ.4000,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయమ్మ వెయ్యి ఆర్థికసాయం అందజేశారు. బాధిత కుటుంబసభ్యులు ఆర్థికసాయం అంద జేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ధన్వాడ : విద్యుదాఘాతంలో ఎద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. రైతుగుడ్ల రాములుకు సంబం ధించి ఎద్దు మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని బాధిత రైతు తెలిపారు. రెండు నెలల కిందట సంతలో రూ.70వేలు పెట్టిఎద్దును కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎద్దు మృతి చెందడంతో నష్టపోయిన బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ కృష్ణయ్య, రైతులు కోరారు.



ఘనంగా హనుమాన్ జయంతి



ఆత్మకూరు : హనుమాన్‌జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని నేతాజీనగర్‌లో గల ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ ఛైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

అన్నదానం .. పట్టణంలోని బీసీ కాలనీ హనుమాన్‌నగర్‌లోని దేవా లయంలో వార్డు మాజీ వార్డుమెంబర్ గడ్డమీద శ్రీనివాసులు దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఛైర్పర్సన్ గాయత్రి రవి కుమార్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, గోపన్ పేట సర్పంచ్ ఆంజనే యులు, పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శోభయాత్ర.. ఆత్మకూరు పట్టణంలోని నేతాజీనగర్ బీసీ కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ప్రధాన పురవీధుల గుండా హనుమాన్ ప్రతిభను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ ఛైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మండలపరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీని వాసులు, పీఏసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, వేణు గోపాల్ రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు, మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ ,చెన్నయ్య, మాది వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, హనుమాన్ యువజన సంఘ నాయకులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





కోట మైసమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని చేగుంట గ్రామంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన మారేపల్లి సురేందర్ రెడ్డి తన తండ్రి కొండారెడ్డి జ్ఞాపకార్థం గ్రామంలో కోట మైసమ్మ బొడ్రాయి పండుగలను తన సొంత డబ్బులు వెచ్చించి నిర్వహిస్తున్నారు. చేగుంట గేటు వద్ద గ్రామానికి ముఖద్వారం సురేందర్ రెడ్డి నిర్మించారు. గ్రామానికి వచ్చే రహదారి ప్రారంభంలో నిర్మించిన ముఖద్వారాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చేరుకొని గ్రామ నడిబొడ్డున ఏర్పాటుచేసిన బొడ్రాయికి ఆయన పూజలు నిర్వహించారు. అదేవిధంగా తన సొంత డబ్బులతో నిర్మించిన కోట మైసమ్మ వెంకట లక్ష్మి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ వెంకటలక్ష్మి అమ్మవారులను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కిల్లె మల్లయ్య, గాలిరాజు, చెన్నయ్య, స్థానిక గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గంధోత్సవం



నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డు వద్ద సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలలలో భాగంగా రాత్రి గంధోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దిన్ చిస్తిఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో మహబుబ్ సుభాని వీధిలోని షేఖ్ నిరంజన్ నివా సం నుంచి గంధం బయలు దేరి భక్తి వచనాలు, డప్పు సాధనతో దర్గా వద్దకు గంధం చేకుంది. అనంతరం దర్గా వద్ద ఖవ్వాలి ఇతర ఆధ్యాత్మిక కార్యక మాలు, అన్న, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆదివారం ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సోమవారం దర్గా వద్ద (దీపోత్సవం)తో పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, అన్నదానం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

వివాహవేడుకల్లో ఎమ్మెల్యే



నవ తెలంగాణ- రాజాపూర్

మండలంలోని చుక్కంపేటలో ఆదివారం మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య అన్నయ్య కొడుకు అయినా గణేష్‌పెళ్లి వివాహవేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువనేత స్థానిక ఎంపీటీసీ చించోడ్ అభిమాన్యురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో కొత్త యశోద ఫంక్షన్‌హల్‌లో ఆదివారం తిప్పర్తి రాజేష్‌రెడ్డి వివాహ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి, వంశీకృష్ణ, మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, వెల్టూర్ ఎంపీటీసీ రంగారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో యువజన కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి శేఖర్‌గౌడ్, అయ్యవారిపల్లి సర్పంచ్ యాదిరెడ్డి, స్థానిక నాయకుకు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

- శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

చత్రపతి శివాజీ మహారాజును నేటి యువత ఆదర్శంగా తీసు కొని ముందుకు నడవాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మా ట్లాడుతూ.. మహాను భావుల ఆలోచనలను యువత ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలన్నారు. శివాజీ మహారాజ్ మహానుభావుల విగ్రహా లను పెట్టినప్పుడైనా వారిని చూసినప్పుడు యువత చెడు ఆలోచ నలను మార్చుకో వాలన్నారు. హిందువులుగా పుట్టడమే కాదు హిందువుల సంప్రదాయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత అన్ని మతాలను గౌరవిం చాల్సిన బాధ్యత ఉండాలన్నారు. ఈ భూమి మీద ఏ హిందువైనా ఏ ముస్లిం అయినా ఏ క్రిస్టియన్ అయినా వెయ్యి సంవ త్సరాలు బత కడానికి రా లేదు కానీ దేవుడు ఇచ్చినటువంటి సంవత్సరాల్లో ఎంత గొప్పగా బతికి వున్నాం అనేటట్టుగా జీవించాలన్నారు. శివాజీమహారాజ్ ఈ సమా జానికి ఇచ్చినటువంటి సేవ ఈ యువతకు ఇచ్చినటువంటి సందేశం అందరం గుర్తు చేసుకోవాలన్నారు. శివాజీ విగ్రహం పెట్టిన ప్రదేశాన్ని ఒక జంక్షన్ గా ఏర్పాటుచేసి శివాజీ నామకరణం చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దయాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సభ్యులు అబ్దుల్ రజాక్, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ఎం పీటీసీ లీలావతి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు వెంకట స్వామి, రాందేవ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఉపసర్పంచ్ ఇబ్రహీం, దిలీపాచారి, అంబేద్కర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బహదూర్ మురళి మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హుసేని, కవిత, నాయకులు నరేందర్‌గౌడ్, స్వామి, లింగం, వేణు, మాధవులు, గుణవర్ధన్, సురేందర్, ఛత్ర పతి శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు శివకుమార్, హనుమంతు, నాగరాజ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

నవ తెలంగాణ- కొల్లాపూర్

వీవోఏల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 28వ రోజు కొనసా గుతున్న సమ్మెనుద్దేశించి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ మా ట్లాడుతూ.. వీవోఏలు గత 28రోజుల నుంచి సమ్మె చేస్తున్న, వారి న్యాయమైన సమస్యలు పరిష్కరిద్దామని ఆలోచన లేని ప్రభుత్వం, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి వెంటనే చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పానుగంటి నరసింహ ,జిల్లా కమిటీ సభ్య రాలు అలివేలమ్మ, మండల కమిటీ అధ్యక్షుడు టి లక్ష్మి, కమిటీ సభ్యులు, ఆమెన్ భాష, అర్జునయ్య, రామ్ భద్రయ్య గౌరమ్మ, చిన్నమ్మ, సుజాత, సుశీల, తదితరులు పాల్గొన్నారు.



నత్తనడకన పనులు

- 16 ఏళ్లలో 50శాతమైనా పూర్తికాని పనులు
- పునరావాసానికి నోచుకోని బాధితులు
- సాంకేతిక కారణాలవల్ల రెండేళ్లుగా నిలిచిన పనులు
- సొరంగం పనులపై కమ్ముకుంటున్న నిర్లక్ష్యపు నీడలు



నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్నగర్ నల్లగొండ జిల్లాల చివరి ఆయకట్టుకు సాగు, తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి దగ్గర శ్రీశైలం జలాల కోసం సొరంగ మార్గాన్ని మొదలుపెట్టారు. 2007లో సొరంగ మార్గాన్ని మొదలుపెట్టిన పాలకులు పనులు పూర్తి చేయకపోగా రైతుల నుంచి స్వాధీనం చేసుకున్న భూములకు పరిహారం ఇవ్వలేదు. మార్లపాడు తండా, కేశ్యా తండా వాసులకు 17 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ పరిహారం అందలేదు. ముంపునకు గురైన తండావాసులకు పునరావాసం కల్పించడంలోనూ పాలకులు వివక్ష కనబరుస్తున్నారు. ఇప్పటికైనా బాధిత రైతులకు పరిహారంతో పాటు తండావాసులకు పునరావసం కల్పించాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చివరి ఆయకట్టుకు నీరు, ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్య ంతో ప్రారంభించిన శ్రీశైలం సొరంగమార్గం తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి. ఇక్కడ జరుగుతున్న పనులు పరిశీలిస్తే నత్తతో పోటీ పడుతున్నట్లు తెలుస్తుంది. అయితే బాధితులకు పరిహారం అందించడంలోనూ అంతే నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మర్లపాడుతండా, కేశ్యతండా కలిసి ఉండేవి. కొత్తగా గ్రామపంచాయతీలు చేసిన సందర్భంగా మరలపాడుతండా, మన్యవారిపల్లి గ్రామపంచాయతీ నుంచి విడిపోయింది. ఎస్‌ఎల్ బీసీ పథకం నిర్మాణంలో భాగంగా దాదాపు ఐదువందల ఎకరాలు ముంపునకు గురవుతుంది. మాలపాడు తండా వాసులవీ 150 ఎకరాలు కేశ్యతండాకు చెందినవీ 350పైగా భూములు కోల్పోతున్నారు. ఈ రెండు తండాలకు చెందిన 250 ఇండ్లు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయి. ప్రాజెక్టు పేరుతో 2007లో భూములు తీసుకుంటున్నామని చెప్పి ప్రకటన చేశారు. ఈ ప్రాజెక్టులో దాదాపు 400 మంది రైతులు నిర్వాసితులవుతున్నారు. గ్రామ పునర్నిర్మాణం కోసం ముంపు భూములకు పరిహారం ఇవ్వాలని కోరుతూ వివిధ ధర్నాలు ఆందోళన చేపట్టారు. అయినా పాలకులు స్పందించడం లేదు. అటు సాగుభూములు లేక ఇటు ఆవాసాలు లేని గిరిజనులు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

మన్నెవారిపల్లి ప్రాజెక్టు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి. ముఖ్యంగా పోరంపోగు లావుని పట్టా పేరుతో అనేక మంది రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఆవాసాలు సైతం కోల్పోయారు. వీరందరికీ పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేనిచో బాధితుల చేత ఉద్యమబాట పట్టాల్సి వస్తుంది.

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, మల్లేష్

ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చివరి ఆయకట్టుకు సాగునీరు, ప్రజలకు తాగు నీరందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన శ్రీశైలం సొరంగమార్గం తవ్వకం పనులు నత్తపు పోటీ పడుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బీడు భూములను సస్యశ్యామలం చేయాలని, ఫ్లోరైడ్ పీడిత ప్రజలకు రక్షిత తాగునీటిని ఇవ్వాలన్న యోచనతో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. రూ.1,925 కోట్ల అంచనా వ్యయంతో ఐదేళ్లలో పూర్తిచేసేలా నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007 ఆగస్టులో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. శ్రీశైలం ఎడమ కాలువపై సుమారు 50కి.మీ మేర సొరంగం తవ్వి కృష్ణా నీటిని మళ్లించడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఈ సొరంగం మొత్తం నల్లమల అటవీ ప్రాంతంలో ఉండటంతో బ్లాస్టింగ్‌కు అటవీశాఖ నిరాకరించింది. దీంతో సొరంగం పనులకు టన్నెల్ బోరింగ్ మెషీన టీబీఎం విధానాన్ని ఎంచుకున్నారు. ఇరు వైపులా రెండు టీ బీఎం మెషీన్లతో కొండను తొలుస్తారు. టన్నెల్-1 సొరంగ మార్గం ఇనలెట్ పనులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దోమలపెంట నుంచి ప్రారంభమై అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద ముగిస్తాయి. ఇది మొత్తం 43కి.మీ ఇరువైపులా టీబీఎంల తో తవ్వుకుంటూ ఇప్పటివరకు 33.305కిలోమీటర్లు పూర్తి చేశారు. మరో 10కిలోమీటర్ల మేర తవ్వాల్సి ఉంది. టన్నెల్-2ను చంద ంపేట మండలం తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్ము వరకు 7.25 కి.మీ సొరంగం తవ్వాల్సి ఉండగా, అక్కడ ఇబ్బందులు లేకపోవడంతో బ్లాస్టింగ్ పద్ధతుల్లో పూర్తి చేసి లైనింగ్ పనులు తుదిదశకు చేర్చారు. 2018 మే నెలలో టన్నెల్ బేరింగ్ మిషన మరమ్మతుకు గురికావడంతో సొరంగమార్గం టన్నెల్ 1 పనులు నిలిచిపోయాయి. రెండు రోజుల క్రితం బేరింగ్ ఏర్పాటుతో సొరంగం తవ్వకం పనులు మొదలయ్యాయని తెలుస్తోంది.

కల్వరి ఎంబీ చర్చి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



- వైస్ చైర్మన్‌గా బీఐ జాకబ్, కార్యదర్శిగా జేఐ డేవిడ్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

కల్వరి ఎంబీ చర్చి నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం జరిగాయి. ఎన్నికల్లో ఎబీఐ జాకబ్ ప్యానల్ విజయం సాధించింది. ఎంబీ చర్చి వైస్ చైర్మన్‌గా బీఐ జాకబ్, కార్యదర్శిగా జేఐ డేవిడ్, కోశాధికారిగా టీఏ స్టీవెన్, అసిస్టెంట్ కార్య దర్శిగా కేఎస్. ఇమ్మానుయేల్ రాజ్, అసిస్టెంట్ కో-శాధికారిగా ఎ.టైటస్, డీకన్స్ గా బీఏ.విక్టర్, దాసరి సుందర్, ఎస్‌బీ అబ్రహం, జోసెఫ్ సతీష్ కుమార్, ఎల్. రవికుమార్, కేఎ.శ్యాంకుమార్, కేఆర్. ఫిలిఫ్, బీఏ ప్రదీప్ కుమార్, ఎల్డర్స్‌గా పానుగంటి సామేయల్, కేఎస్. ప్రేమ్ రాజ్, ఆడిటర్స్‌గా తూపిలి మారడోనా, జోసెఫ్ రావ్‌లిన్, డీజే.రాజు ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ ఆర్ ఎస్. డేవిడ్ ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని కల్వరి ఎంబీ చర్చి నూతన కార్యవర్గం ప్రమాణా స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం ప్రార్థనా మందిరంలో నిర్వహించారు. నూతన కార్యవర్గ ప్రమాణా స్వీకార కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కార్యవర్గ సభ్యుల చేత ఎంబీ చర్చి చైర్మన్ వరప్రసాద్ ప్రమా ణా స్వీకారం చేయించారు. అనంతరం చర్చిలో మదర్స్ డే వేడుకలు నిర్వ హించారు. పాస్టర్ ప్రసాద్ ధార్మిక సందేశం ఇచ్చారు. తల్లి గొప్పతనం, తల్లి ప్రేమ గురించి వివరించారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి
- బొడ్రాయి పునర్ ప్రతిష్టకు రూ. 3లక్షల రూపాయల వితరణ



నవతెలంగాణ- తెలకపల్లి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని దాని ద్వారా శాంతి యుత జీవనం ఏర్పడుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం బొడ్రాయి మహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చేరుకుని బొడ్రాయి పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూడు లక్షల రూపాయల వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగలు ప్రజలలో భక్తిభావంతో పాటు సహకారం పరోపకారం ఆచార సంప్రదాయాలు వెల్లివిరుస్తాయని తద్వారా గ్రామాల్లో స్నేహ బంధాలు ఏర్పడి గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందిస్తాయని అన్నారు. ప్రతిఒక్కరూ ఎటు వంటి కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదులు నరేందర్‌రెడ్డి, ఎంపీపీ కొమ్ము మధు, గ్రామ సర్పంచ్ స్రవంతినరేంద్రగౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు జి మాధవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు పర్వతాలు, మాజీ ఉప సర్పంచ్ లింగారెడ్డి గ్రామ పెద్దలు, యువకులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు..

నవతెలంగాణ-ఉప్పునుంతల

శనివారం జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ చారి త్రాత్మక ఘన విజయంసాధించిన సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని వెల్టూర్‌లో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ రంగారెడ్డి పాల్గొని బాణసంచా కాల్చి, కాంగ్రెస్ శ్రేణులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం ముమ్మాటికి రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర వల్లే సిద్ధించిందని వారు తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పీసీసీ అధ్యక్షుడు రేవం త్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలు నిరంకుశ, అప్రజాస్వామిక, అవినీతి పరి పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్తారని తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రానున్న దని వారు తెలిపారు.



'పది'లో విద్యార్థులప్రతిభ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే ఇంట బయట అనేక సమస్యలను ఎదుర్కొని చదువులలో రాణిస్తున్నారు. మండల వ్యాప్తంగా మంచి ఫలితాలను సాధించడంలో విద్యార్థుల పట్టుదల ఉపాధ్యాయుల కృషిని పలువురు అభినందిస్తున్నారు. మండల కేంద్రంలో ఉన్న జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో వందమంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 92 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలకు చెందిన సంధ్య 9.3 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. కేజీబీవీ పాఠశాలలో 33 మందికి 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలకు చెందిన ఐశ్వర్య 8.8 గ్రేడ్ సాధించి మండలంలో రెండవ స్థానంలో నిలిచింది. అలాగే చేగుంట జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులకు గాను 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించరు. మారేపల్లి గ్రామంలో 35 మంది విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలలో ఏడు మంది విద్యార్థులకు గాను నలుగురు ఉత్తీర్ణత సాధించారు. గొరిట గ్రామానికి చెందిన 25 మంది విద్యార్థులకు గాను 23 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆవంచ గ్రామంలో 54 మంది విద్యార్థులకు గాను 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో 31 మంది విద్యార్థుల గాను 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

విద్యకు మరింత ప్రోత్సాహం అందిస్తా



సంధ్య గ్రామంలో ఉండి చదువుకుంటూ మండల టాపర్ గా సాధించిన మార్కులు మరికొంత మంది విద్యార్థులకు కొత్త ఉతం ఇచ్చినట్లు అయింది. అనేక కష్టాలు పడుతూ మంచి మార్కులు సాధించిన సంధ్య కు కృతజ్ఞతలుతెలిపారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను.

- గ్రామ సర్పంచ్, సత్యంయాదవ్

ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి మూలంగానే..



మండల వ్యాప్తంగా ప్రభుత్వ పా ఠశాలలలో మంచి ఉత్తీర్ణత సాధించినం దుకు చాలా స్పష్టంగా ఉంది ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల కృషి ఫలితంగానే మంచి ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వం పాఠశాలలను బలోపే తం చేసేందుకు మరింత కృషి చేస్తాం అలాగే బడిబాట కార్యక్రమం నిర్వహిస్తాం.

-మండల విద్యాధికారి, శ్రీనివాసులు

ప్రతిభను చాటిన కూలి బిడ్డ

మండలంలోని గుమ్మకొండ తండాకు చెందిన రాజు తల్లి అంజమ్మ దంపతుల కూతురు సంధ్య పదవ తరగతి ఫలితాల్లో 9.2 గ్రేడు మార్కులను సాధించి ప్రభుత్వ పాఠశాలలో మండల టాపర్‌గా నిలిచింది. తల్లిదండ్రులు మేస్త్రి, పని కూలీ పనులకు వెళ్తారు. ప్రతికూల పరిస్థితులు ఉన్న ఇంటి దగ్గర ఉంటూ తిమ్మాజీపేట మండల మండల కేంద్రంలో ఉన్న జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదువుకొని మంచి మార్కులు సాధించారని గ్రామస్తులు తెలిపారు. రెక్కలు కష్టం పై బ్రతుకుతున్న వారి ఇంట్లో సరస్వతి పుత్రిక ఉందని కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.